క్లుప్తంగా

ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

నరసాపురం రూరల్: మండలంలోని ముత్యాలపల్లి ఉన్న శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం భక్తులు భారీగా తరలివచ్చారు. మన జిల్లా నుంచే కాక, తూర్పు, కృష్ణా జిల్లాల నుంచి భక్తులు వచ్చారు. ఈ ఆలయం ఉన్న ప్రాంతం మీదుగా పేరుపాలెం బీచ్‌కు వెళ్లే పర్యాటకులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ప్రైవేటు వ్యక్తులు, దేవస్థానం వారు నిర్మించిన వంట షెడ్లు భక్తులతో నిండిపోయాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాటు చేశారు.

రామేశ్వరస్వామికి ఏకాదశ రుద్రాభిషేకాలు



ఆచంటలో రామేశ్వరస్వామికి అభిషేకాలు చేయిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆచంటలోని ప్రసిద్ధ రామేశ్వర స్వామి ఆలయంలో మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఏకాదశ రుద్రాభిషేకాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం అమ్మవార్లకు అర్చనలు పూజలు నిర్వహించారు. అనంతరం రామేశ్వర స్వామికి పాలు, పంచదార, విభూది, పండ్ల రసాలతో అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, యువజన విభాగం నాయకుడు పాలసత్తి రామిరెడ్డి(రాజా), మాజీ ఎంపీపీ మట్టా ఆనంద్‌కుమార్, పార్టీ నాయకులు కోట వెంకటేశ్వరరావు, కిరణ్ స్వామి, ఆచంట పట్టణ అధ్యక్షుడు పెచ్చెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి



ధాన్యం సేకరణను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు

పోడూరు: రైతులకు, కౌలు రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు పిలుపునిచ్చారు. కొమ్ముచిక్కాల గ్రామంలో ఆదివారం ఆయన రైతుభరోసా కేంద్రాల ద్వారా సార్వా పంట సీజన్‌లోని ధాన్యం సేకరణను ప్రారంభించారు. రైతు భరోసా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి విక్రయాలు జరుగుతాయనీ, ధాన్యం సేకరణ, బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు చర్యలు తీసుకున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు గుంటూరి చంటిరాజు, గ్రామకమిటీ అధ్యక్షుడు నాగరాజు బాలాజీవర్మ, వార్డుమెంబరు యరకరాజు పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

శృంగవృక్షంలో ఉచిత వైద్య శిబిరం

పాలకోడేరు: శృంగవృక్షంలో శ్రీవాసవీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన ఏషియన్ వ్యాస్కులర్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వ్యాస్కులర్ వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో ఉభయ గోదావరి జిల్లాల నుంచి సుమారు 300 మంది వెరికోస్ వెయిన్స్‌తో బాధపడే వారు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సూర్యప్రకాశరావు, సోము రామకృష్ణ చెప్పారు. హాస్పిటల్ ఎండీ, వాస్క్యులార్ సర్జన్ డాక్టర్ జీవీ ప్రవీణ్ కుమార్, డాక్టర్ సోమాచారి వైద్య పరీక్షలు చేశారు. సుమారు వంద మందికి సర్జరీ అవసరమని, వీరికి ఆరోగ్యశ్రీ పథకంలో శస్త్రచికిత్సలు చేస్తామన్నారు. శిబిరంలో ఆస్పత్రికి చెందిన నవీన్ రాజారావు, వైద్య సేవలు అందించగా, ఆర్య వైశ్య సంఘానికి చెందిన గ్రంధి రాజా, యానాదిసెట్టి, గ్రంధి రాము, పూర్ణారావు పాల్గొన్నారు. ఇతర వివరాలకు అసిస్టెంట్ మేనేజర్ షేక్ అలీం 76739 42005 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

మెంటేవారితోటలో

భీమవరం (ప్రకాశంచౌక్): పట్టణంలోని మెంటేవారి తోటలోని సుందరయ్య భవనంలో ఆదివారం పక్షవాతం, ఫిట్స్, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు వైద్య శిబిరం నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు భగత్‌సింగ్ వైద్య సహాయ కేంద్రంలో విజయవాడకు చెందిన వైద్యులు డాక్టర్ డి.సందీప్ వర్మ పాల్గొని వైద్య సేవలు అందించారు. తక్కువ ధరలకే అవసరమైన ఔషధాలను, ఇన్సులిన్ అందించారు. రోగులకు బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. వసుధ ఫౌండేషన్ సహకారంతో ఉచితంగా మందులను అందజేశారు. వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాద్‌రాజు, ట్రస్టీ బి.వాసుదేవరావు, ఎం.శ్రీనివాస్, అజయ్ కుమార్, సీతారామరాజు పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



పాలకొల్లు అర్బన్: గాంధీబొమ్మల సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)



పాలకొల్లు అర్బన్: యాళ్లవానిగరువులో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్

పాలకొల్లు అర్బన్: భారత రాజ్యాంగ రచన ద్వారా తన జీవితాన్ని త్యాగం చేసిన మరపురాని నిజం బాబా సాహెబ్ అంబేడ్కర్ అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి గుడాల గోపి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శంభునిపేట, యడ్లబజార్, గాంధీబొమ్మల సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహాలకు గుడాల గోపి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీలంటూ వారి సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో దెందులూరు పార్టీ పరిశీలకుడు యడ్ల తాతాజీ, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, పట్టణ యూత్ అధ్యక్షుడు మానుకొండ శ్రీనుబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ సాలా నరసయ్య, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మాపు సూర్యవరప్రసాద్, వైఎస్సార్ సీపీ దళిత నాయకులు బండి రమేష్, రావి నాగేశ్వర రావు, మద్దా చంద్రకళ, పైలా రాజశ్రీ, బొంద గిరిజ, కోట రత్నరాజు, పసుపులేటి వీరాస్వామి, సాలా శ్రీను, బుడితి పొలురాజు పాల్గొన్నారు.

యాళ్లవానిగరువులో...

యాళ్లవానిగరువులో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనంద ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. పాలకొల్లు, నరసాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు తలుపుల శ్రీనివాస్, చల్లా దానయ్యనాయుడు, కుంచిలపల్లి విన్సెన్‌బాబు, గుబ్బల రామకృష్ణ, వేదాల నాగరాజు, వీరాజీ, న్యాయవాదులు అంబేడ్కర్‌ని నివాళులర్పించారు.

పూలపల్లిలో...

పూలపల్లి అంబేడ్కర్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో జేడీపీ ఫౌండేషన్ చైర్మన్ గోగులమండ రాజేష్ ఖన్నా ముఖ్య అతిథిగా పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ భవన్ ట్రస్ట్ చైర్మన్, దళిత కవి కోలాటి చినపెద్దిరాజు, ట్రస్టీలు సోడదాసి అశోక్‌కుమార్, బీరా ప్రభాకర్, వెలివెల సర్పంచ్ కెల్లా సింహాచలం, టి.నరసాపురం పంచాయతీ కార్యదర్శి బంగారు గోపి, పిల్లి ప్రమీలారాజు తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్‌బోర్డు కాలనీలో..

హౌసింగ్‌బోర్డు మాలమహానాడు కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి మాల మహనాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ తండా ఇస్సాక్‌రాజు, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు గుండె నగేష్, మాలమహానాడు నాయకులు పానుకుమట్ల వీరాస్వామి, ఏనుగుపల్లి చంద్రశేఖర్, బద్దా అంతర్వేది పాల్గొన్నారు.

నరసాపురంలో..

నరసాపురం: భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రపంచానికే ఆదర్శంగా తీర్చిదిద్దారని నరసాపురం వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ నాయకులు అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆదివారం నాయకులు ట్యాక్సీస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ ఇంజేటి జాన్‌కెనడీ, అడిదల శరత్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు కాకిలేటి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ అంబేడ్కర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆబోతు అర్సన్‌కుమార్, పాలపర్తి బోస్, వర్ధనపు సుధాకర్, కాటిగ కుమార్ పాల్గొన్నారు. అలాగే పట్టణంలో శ్రీగౌతమి కళాశాలలో బీజీబీఎస్ మహిళా కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో, వైఎస్ కళాశాలలో అంబేడ్కర్ దినోత్సవాన్ని నిర్వహించారు.

పెనుగొండలో..

పెనుగొండ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచదేశాలకే ఆదర్శంగా నిలుస్తుందని ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ అన్నారు. ఆదివారం ఆచంట మండలంలో వివిధ గ్రామాల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొడమంచిలి సెంటరులో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు యల్లమెల్లి బేబీ రాజేష్, సొసైటీ అధ్యక్షుడు కాండ్రేకుల సత్యనారాయణ, బాలనాగు నరేష్ బొంతా సుబ్బారావు, ఏఎంసీ డైరక్టరు జక్కంశెట్టి వెంకటేశ్వరావు పాల్గొన్నారు. ఆచంట పంచాయతీలో సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ఆమోదం దినోత్సవం నిర్వహించి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. కోడేరులో మాలమహానాడు రాజేష్ వర్గం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సరేళ్ల శ్రీనివాస్, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు అరిగెల పుల్లారావు, కోట మసేను, సరేళ్ల మోహన్ పాల్గొన్నారు.

పాలకొల్లు పట్టణంలో..

పాలకొల్లు సెంట్రల్: భారత రాజ్యాంగాన్ని పార్లమెంటులో ఆమోదించిన రోజు రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నామని పీవీ రావు మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు గుమ్మాపు సూర్యవరప్రసాద్ అన్నారు. ఆదివారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక గాంధీబొమ్మల సెంటర్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొ్రపాటి వీరాస్వామి, పొనుకు దైవకృప, చేరుగొండి పద్మకిషోర్, బుంగా జయరాజు, పొనమండ బాలకృష్ణ, గోడి పెద్దిరాజు, వడ్లమూడి ఇస్సాక్ పాల్గొన్నారు. స్థానిక జీవీఎస్‌విఆర్‌ఎం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ-2 ఆర్.శర్మ, హెచ్ఎం రాయపూడి భవానీప్రసాద్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు.

నరసాపురం మండలంలో..

నరసాపురం రూరల్: భారతదేశంలో రాజ్యాంగం ఆమోదం పొందిన రోజును రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఎంపీడీఓ వీకే వీరభద్రరావు పేర్కొన్నారు. ఆదివారం సరిపల్లి గ్రామ సచివాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ ఈదా సురేష్‌బాబు, ఎంపీటీసీ సభ్యుడు చిన్నం వెంకట్రావు, గమిడి మధుబాబు, శోభనరావు, ఈఓపీఆర్డీ ఆంజనేయశర్మ, కార్యదర్శి పుల్లాజీ పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ నాయకులు



పెనుగొండ: కొడమంచిలిలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



పాలకొల్లు సెంట్రల్: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాలమహానాడు నాయకులు



నరసాపురం రూరల్: సరిపల్లి సచివాయం వద్ద రాజ్యాంగ దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

వేడుకగా కర్పూరజ్యోతి ప్రజ్వలన



ఆచంటలో వైభవంగా కృత్తికా నక్షత్ర హోమం



ఆచంటలో పోటెత్తిన భక్తులు

పెనుగొండ: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఉమారామేశ్వస్వామి (శ్రీఆచంటేశ్వరస్వామి) వారి ఆలయంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా ఆదివారం రాత్రి కర్పూరజ్యోతి ప్రజ్వలన కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. జ్యోతి ప్రజ్వలన సందర్భంగా ఆలయంలో వేదపండితులతో కృత్తికా నక్షత్ర హోమం మాజీమంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు దంపతులు, గొడవర్తి సాగర్ దంపతులు నిర్వహించారు. భక్తులు ఆలయంలో పెద్ద ఎత్తున కార్తీక పూజలు నిర్వహించారు. శ్రీ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పార్వతీ అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. భక్తులు ఉపవాసాలు ఆచరించి కర్పూర జ్యోతిని దర్శించుకుని ఆవునెయ్యి వడ్డించారు. కూర్పరజ్యోతి ప్రజ్వలన అనంతరం జ్వాలా తోరణం శ్రీ చంద్రశేఖరస్వామి వారి ప్రభోత్సవం వేడుకగా సాగాయి. ఈ సందదర్భంగా ఈ శ్రీస్వామి వారు విశేష అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు వడ్డించే ఆవు నెయ్యితో కర్పూర జ్యోతి మహాశివరాత్రి వరకూ వెలుగుతుంది. ఉత్కంఠగా సాగిన కర్పూర జ్యోతి ప్రజ్వలనలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా పెనుగొండ, పాలకొల్లు సిఐలు జీవీవీ నాగేశ్వరరావు, సతీష్, పెనుగొండ, ఆచంట, పోడూరు ఎస్సైలు భారీ బందో బస్తు నిర్వహించగా, ఆలయ కార్యనిర్వహణాధికారి రామచందర్ ఏర్పాట్లు పర్యవేక్షంచారు.

చట్టాలను ప్రతీ ఒక్కరూ గౌరవించాలి



న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న శ్రీనివాస్

నరసాపురం: చట్టాలను ప్రతీ ఒక్కరూ గౌరవించాలని నరసాపరం జూనియర్ సివిల్ జడ్జి కె.శ్రీనివాస్ సూచించారు. ఆదివారం వరకట్న వ్యతిరేఖ దినం, న్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక సబ్‌జై లులో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. చట్టాలకు మూలాధారం రాజ్యాంగమేనని, రాజ్యాంగానికి లోబడి చట్టాలు తయారయ్యాయని చెప్పారు. వరకట్నం తీసుకున్నా, ఇచ్చినా నేరమేనని అన్నారు. అనంతరం సబ్‌జైలులో ఖైదీలకు అందిస్తున్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరిండెంట్ టి.అప్పారావు, నరసాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా దానయ్యనాయుడు, ఉచిత న్యాయవాదులు నారిన శ్రీనివాసరావు, బళ్ల శ్రీహరి, కె.శిరీష పాల్గొన్నారు.

నేడు విశ్వమానవవేదిక కార్యాలయం ప్రారంభం

పోడూరు: వేడంగి శివారు వేడంగిపాలెంలో పంట కాలువ వద్ద నూతనంగా నిర్మించిన విశ్వమానవవేదిక ప్రధాన కార్యాలయంను సోమవారం సాయంత్రం 4.10గంటలకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సీహెచ్ సత్యనారాయణమూర్తి (బాబ్జి) చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు అధ్యక్షులు మల్లుల సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన కార్యాలయం ప్రారంభం సందర్భంగా తమ సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా మరిన్ని సేవా కార్యక్రమాలను కూడా ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

వైభవంగా శివకేశవుల కల్యాణం



మార్టేరులో శివకేశవుల కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

పెనుమంట్ర: మండలంలోని మార్టేరు శ్రీఅయ్యప్ప స్వామి వారి ఆలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఆదివారం రాత్రి అయ్యప్పస్వామివారికి కలస పడిపూజతో పాటు శివకేశవులకు కల్యాణ మహోత్సవం నిర్వహించారు. అనంతరం కార్తీక దీపోత్సవాన్ని వైభవంగా జరిపారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసుల వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో అడబాల శ్రీనివాస్ వెంకటరమ ప్రభ దంపతులు అయ్యప్ప స్వామికి కలసపడి పూజలు నిర్వహించారు. శివకల్యాణం కోనాల ధనుంజయరెడ్డి పుష్పానంతలక్ష్మిసత్యవతి దంపతులు నిర్వహించారు. లక్ష్మీనారాయణ కల్యాణాన్ని తమనంపూడి శ్రీనివాస్‌రెడ్డి సుష్మ దంపతులు జరిపారు. అనంతరం ఆలయ నిర్వహణ కమిటి ఆధ్వర్యంలో 150 మందికి పైగా దంపతులు ఆలయ ఆవరణలో కార్తీకదీపం వెలిగించి దీపోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహక కమిటీ సభ్యులు సత్తి సుబ్బిరెడ్డి, తేతలి రాజారెడ్డి, అల్లం భాస్కరరెడ్డి, సత్తి వెంకటరెడ్డి, సాయి ఆదినారాయణరెడ్డి, తమనంపూడి విజయరెడ్డి పాల్గొన్నారు.

ఉత్సాహంగా వనసమారాధనలు



వనసమారాధనలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

నరసాపురం రూరల్: విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమని గౌడ, శెట్టిబలిజ కులస్తులంతా తమపిల్లలను చదివించాలని పలువురు నాయకులు పేర్కొన్నారు. కార్తీక మాసం సందర్భంగా మొగల్తూరు మండల గౌడ, శెట్టిబలిజ కులస్థులు ఆదివారం రాజుగారితోట గ్రామంలో ఏర్పాటు చేసుకున్న కార్తీక వనసమారాధనలో పలువురు కుల ప్రముఖులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రాష్ట్ర శెట్టిబలిజ మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, పలువురు గౌడ, శెట్టిబలిజ సంఘం నాయకులు మాట్లాడుతూ కుల వృత్తులను ఆధునీకరించాలని, సంఘ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆర్కెస్ట్రాలో పాత, కొత్తపాటలను పాడి ఆహుతులను అలరించారు. అలాగే నరసాపురం మండలంలోని తూర్పుతాళ్ళు గ్రామంలోని కోట్లవారి తోటలో వాసవీక్లబ్, ఆర్యవైశ్య యువజన సంఘం సంయుక్త ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన నిర్వహించారు. వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నందిపాటి రామకృష్ణ, జిల్లా పాస్ట్ గవర్నర్ నాగసూరి మురళీమోహనరావు, రీజియన్ చైర్మన్ పువ్వాడ సత్యనారాయణ మూర్తి, శ్రీకాకొళం కామేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు సబ్‌కలెక్టర్ కార్యాలయంలో స్పందన

నరసాపురం: స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహిస్తామని సబ్ కలెక్టర్ కార్యాలయ వర్గాలు ఆదివారం విలేకరులకు తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి ప్రజల నుంచి ఫిర్యాదులు, విజ్ఞప్తులను నరసాపురం ఆర్డీవో ఎం.అత్యుత్ అంబరీష్ స్వీకరిస్తారని వివరించారు. డివిజన్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని, ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తులు అందించాలని చెప్పారు.

గగ్గిపర్రులో గణపతి హోమం



గగ్గిపర్రు పెద్ద రామాలయం వద్ద గణపతి హోమం చేస్తున్న అయ్యప్ప మాలధారులు

యలమంచిలి: అడవిపాలెం గ్రామ పంచాయతీ గగ్గిపర్రు పెద్ద రామాలయంలో గురుస్వామి జొన్నల వాసు ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారులు దీక్ష పూర్తి కావస్తుండటతో ఆదివారం గణపతి హోమం నిర్వహించారు. గురుస్వామి జొన్నల వాసు, మాల వేసుకున్న 18 మంది స్వాములతో అర్చకులు ఏడిద నరసింహాచార్యులు శాస్త్రోక్తంగా హోమం చేయించారు.

డీఎన్నార్‌లో ఎన్‌సీసీ ఆవిర్భావ దినోత్సవం

భీమవరం: స్థానిక డీఎన్నార్ కళాశాలలో ఎన్‌సీసీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆదివారం ఎన్‌సీసీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు గోకరాజు వెంకటనర్సింహరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఎన్‌సీసీ కాడెట్ల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన కాడెట్లకు మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేశారు. కళాశాల కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణరాజు, ఉపాధ్యక్షుడు జి.పాండురంగరాజు, ప్రిన్సిపాల్ బి.శాంతకుమారి పాల్గొన్నారు.

ఊరూవాడా కార్తీక పౌర్ణమి సందడి



పెనుగొండ: శాంతి నగర్‌లో వరి కంకులతో పద్దాల వెంకమ్మ అలంకరణ



పెనుగొండ: పెనుగొండలో ఏర్పాటు చేసిన మంచు శివలింగం



పెనుగొండ: ఆకట్టుకున్న దీపోత్సవం



పెనుగొండ: వదలిలో జ్వాలా తోరణం



యలమంచిలి: గుంపర్రులో జ్వాలాతోరణం చుట్టూ తిరుగుతున్న భక్తులు

పెనుగొండ: పెనుగొండ మండలంలో కార్తీక పౌర్ణమి సందడి నెలకొంది, తమిళనాడు అరుణాచలంలో అరుణాచలేశ్వర స్వామికి అఖండ జ్యోతి ప్రజ్వలన సమయానికి సిద్ధాంతంలో దుర్గమ్మ తల్లి ఆలయం వద్ద అఖండ జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. వదలి, పెనుగొండల్లో జ్వాలాతోరణం వెలిగించారు. పెనుగొండ శాంతి నగర్‌లో పద్దాల వెంకమ్మను వరి కంకులతో అలంకరించి కార్తీక దీపోత్సవం కనుల పండుగగా నిర్వహించారు. కార్తీక దీపోత్సవంలో మాలధారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యలమంచిలిలో..

యలమంచిలి: కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఆదివారం శివ, కేశవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా రాత్రి ఆలయాల ప్రాంగణంలో జ్వాలాతోరణం వెలిగించారు.